VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

రిజిస్టర్డ్ నెం. 6057 — 4 సెంట్లు ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 3 ★ విజయవాడ: సోమవారం; ఏప్రిల్ 19; 1954 ★ సంచిక 15

పుదుచ్చేరిలో విద్యార్థులకు శిక్షలు

పుదుచ్చేరి, ఏప్రిల్ 18

పుదుచ్చేరిలో ఏప్రిల్ 14 న విగ్రహావిష్కరణ అనుకూల ప్రదర్శనాలలో పాల్గొన్న 7 గురు విద్యార్థి నులుసహా ఫ్రెంచి సాయుంత్రం కోర్టులో శిక్షలు విధించారు. వీరిలో సంవత్సరాలపాటు "సశ్రమ కారాగార" శిక్ష విధించాలని ఆదేశిస్తూ, 15 రోజులపాటు ఖైదు శిక్ష విధించారు.

ఫ్రెంచివారి నిరంకుశ ప్రతిపాదనపై శ్రీ సుబ్బయ్య వ్యాఖ్య

పుదుచ్చేరి, ఏప్రిల్ 18

భారతదేశంలో ఫ్రెంచిప్రదేశాలపై ఫ్రాన్సుకు, ఇండియాకు సమాన అధికారం ఉండాలన్న ఫ్రెంచివారి నిరంకుశ ప్రతిపాదన భారత ప్రజల ఉగ్గుపాలతో జుమ్ముకొన్న పరిపాలయత్నం తప్ప మరొకటి కాదని నేడు ఫ్రెంచి ఇండియా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. సుబ్బయ్యగారు వ్యాఖ్యానించారు.

ఫ్రాన్సుమానుకోన్నా ఇండోచైనా యుద్ధంఆగేలా కాసాగీస్తుందట

అగ్నేయాసియాకూటమి: భారత ప్రభుత్వ వైఖరి

డల్లెస్–ఈడెన్ ప్రకటనదృష్ట్యా మారబోదని ప్రజాసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ఆగ్నేయాసియా రక్షణ ఒడంబడికలపై భారత ప్రభుత్వం ఇదివరలో ప్రకటించిన అభిప్రాయాలలో డల్లెస్–ఈడెన్ ప్రకటన దృష్ట్యా మార్పేమీరాబోదని ప్రధాని నెహ్రూ నేడు ప్రజాసభలో తెలియజేశారు.

ప్రధాని సభలో లేనందున ఆయన ప్రకటనను ఉప మంత్రి చాందా చదివారు. జెనీవా సమావేశం జరిగేలోగా ఈ సమస్యపై మూడో ప్రకటనను చేయగలనని నెహ్రూ చేర్కొన్నారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సాధనగుప్త ప్రతిపాదనపై నెహ్రూ ఈ ప్రకటన చేశారు.

ఆగ్నేయాసియాలో రక్షణ ఒడంబడికపై ఆంగ్లో-అమెరికన్ సంయుక్త ప్రకటన కాపీ ఇండియా ప్రభుత్వానికి చేరిందని, అంతకు మించి తాము ఎవ్వరితోనూ సమాలోచనలు జరపలేదని నెహ్రూ అన్నారు. ఈ విషయమై ఇండియా ప్రభుత్వ అభిప్రాయాలను బ్రిటిష్ విదేశాంగ మంత్రి కోరినట్లు 14 వ తేదీ సాయుంత్రం ఇండియాలో బ్రిటిష్ హైకమిషనర్ తమకు తెలియజేశాడన్నారు.

"ఇండోచైనాలో ఇటీవల వీర్పడిన పరిణామాలకు సంబంధించినదే యీ ఆంగ్లో-అమెరికన్ ప్రకటన. లగాదాలను సంఘర్షణలను చెదరుమదులతో శాంతియుతంగా సంప్రదింపుల ద్వారా పరిష్కరించడమే ఇండియా ప్రభుత్వ పాలసీ. ఈ పద్ధతిని మనం విడనాడ దలచుకోలేదు.

ఇండోచైనాలో యుద్ధ విరమణ చేయడం మా దృష్టిలో చాల ముఖ్యమైనది. అది సంప్రతింపులకు దారి తీస్తుంది. జెనీవా సమావేశానికి ఇండియా ప్రభుత్వం స్వాగతమిస్తుంది. యుద్ధాన్ని అంతంచేసి శాంతి స్థాపించడానికి అసమావేశంలో శక్తి వంచన లేకుండా కృషి జరుగుతుందని ఆశిస్తాము.

సంప్రదింపులు జరిగేముందు చెదరింపులు, సైనిక చర్యలు జరపడం సహాయకారి కాదని ఇండియా ఎల్లప్పుడూ భావించుతూ వచ్చింది."

కృష్ణమీనన్ వివరణ

మద్రాసు, ఏప్రిల్ 17

"ఆగ్నేయాసియాలో సంయుక్త చర్యలను గురించి ప్రస్తావించే ఏ ప్రకటన అయినా, మనశాంతి దృష్ట్యాధారితి విరుద్ధం" అని ఐ. రా. స. కు ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు తెలిచారు. "ఈ రాజకీయ సైతిక సవాలు ప్రభుత్వాన్ని మనం సరిపడు కార్యాచరణల్వారా, ఎదుర్కోవాలి" అన్నారు.

లక్ష్మీపురం యువజన సంఘంలో శ్రీ మీనన్ మాట్లాడుతూ, ఇలా అన్నారు:

"మనం ఈ ప్రపంచంలో భాగం. మనం ఒకవైపు స్వయంగా అభివృద్ధి చెందడానికి ప్రయత్నిస్తూ, మరోవైపు ఎవ్వరితో సంబంధంలేకుండా అలా అభివృద్ధి చెందడం సాధ్యంకాదని గ్రహిస్తున్నాము."

"మనదేశం తటస్థంకాదు. యుద్ధం వస్తే తప్ప తటస్థతకు అర్థంలేదు."

"అమెరికా పాక్ సంధి శాంతి వాతావరణంలోకి సంఘర్షణ తత్వాన్ని ప్రవేశ పెట్టింది."

ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ, ఐ. రా. స. ప్రయోజనం సరిసమంతంగా వుంటుందని గ్రహించాలని శ్రీ మీనన్ పేర్కొన్నారు. ఐ. రా. స. జాతి ద్వేష విధానంలో కొంతే కృషి సలిపిందన్నారు.

హైడ్రోజన్ బాంబు ప్రయోగ ఫలితాలు

చికాగో లో జాడలు

చికాగో, ఏప్రిల్ 16

మార్షెలలో పసిఫిక్కు సముద్రంలోని మార్షల్ దీవుల్లో అమెరికా వారు సాగించిన హైడ్రోజన్ బాంబు ప్రయోగాల ఫలితంగా ఆక్కడికి ఎన్నో వేలమైళ్ళదూరాన, అమెరికా తూర్పు తీరానగల చికాగో నగరపు వాతావరణంలో రేడియో ధార్మిక లక్షణాలు మామూలుకన్నా నూరురెట్లు అధిక మయాయని డాక్టర్ వాల్టర్ మేకీక్రోక్ బయట పెట్టాడు.

"అయితే, ఈపాటి పెరుగుదల మనుషులకు ప్రమాదం కల్పించే ప్రమాణం కన్నా చాల తక్కువ" అన్నాడు.

ఇప్పటి పెరుగుదల ఫోటో ఫిల్మ్‌లు పరిశ్రమకు మాత్రం ఇబ్బంది కలిగిస్తుందన్నాడు.

ఈజిప్టు ప్రధానిగా తిరిగి నాజర్ నియామకం

కైరో, ఏప్రియల్ 17

ఈజిప్టు ఉపప్రధాని లెఫ్టినంట్ కర్నల్ నాజర్ నేడు తిరిగి ఈజిప్టు ప్రధాని అయ్యాడు. జనరల్ నజీబ్ ఈజిప్టు అధ్యక్షుడుగా మాత్రమే ఉంటాడు.

ఇటీవల విప్లవ సమితిలో విభేదాలు పెరిగి ఈజిప్టు అధ్యక్షపదవికి నజీబ్ ఫిబ్రవరి 24 న రాజీనామా నిచ్చిన తరువాత నాజర్ ప్రధాని అయాడు. కాని ఆ తర్వాత రెండురోజులకే నజీబ్ది సై చేయి అయి, అతను అధ్యక్షపదవిలోకి తిరిగివచ్చిన తరువాత నాజర్ ఉప ప్రధాని అయాడు. అతనికి గల విప్లవ సమితి అధ్యక్షపదవినీ, ఈజిప్టు మిలిటరీ గవర్నరు పదవినికూడా నజీబ్ తీసుకున్నాడు. అలా కొద్దిరోజులు గడచిన తరువాత, విప్లవ సమితి అధికారాన్ని తొలగించి, దానిని రద్దు చేసి, అన్ని రాజకీయపార్టీలకూ స్వేచ్ఛ నిచ్చి, జూలైలో ఎన్నికలు జరిపి, పార్లమెంటరీ పరిపాలనను నెలకొల్పాలని నజీబ్ గత మాసాంతంలో ఒక నిర్ణయం చేశాడు. కాని, ఆ సమస్యపై నాజర్ పలుకుబడి కింద నున్న విప్లవ సమితికి సై చేయిఅయింది. నజీబ్ నిర్ణయం తృణీకరింపబడింది. పార్లమెంటరీ పాలనను 1956 వరకు వాయిదా వేయాలన్న నిర్ణయం జరిగింది.

ఈమార్పులు జరగడానికి ముందు మంత్రివర్గంలో ఆర్థిక వ్యవహారాలశాఖ, వాణిజ్య పరిశ్రమలశాఖ, మంత్రులుగా వున్న ఇద్దరు సివిలియన్లూ తమ పదవులకు రాజీనామాల నిచ్చారు. మరొక సివిలియన్ క్రిందటి నెలలోనే రాజీనామానిచ్చాడు.

సంప్రతింపుల ద్వారా పరిష్కారం పనికిరాదట

అమెరికా ప్రభుత్వ విధానాన్ని ప్రతిబింబిస్తూ ఉపాధ్యక్షుడు నిక్సన్ స్పష్టీకరణ

వాషింగ్టన్, ఏప్రిల్ 17

"ఒకవేళ ఫ్రాన్సు ఇండోచైనా యుద్ధాన్ని మానుకున్న ప్పటికీ, అనసర మయితే అమెరికా ప్రభుత్వం తన సేనలను పంపి అక్కడ కమ్యూనిస్టు వ్యతిరేక యుద్ధాన్ని కొనసాగిస్తుంద"ని అమెరికా ఉపాధ్యక్షుడు రిచార్డు నిక్సన్ నిన్న పత్రికా సంపాదకుల సంఘ సభలో ప్రసంగిస్తూ అన్నాడు. సంప్రతింపుల ద్వారా పరిష్కారం ఇండోచైనాను కమ్యూనిస్టులకు అప్పగిస్తుందన్నాడు.

అతను చెప్పినదంతా అమెరికా ప్రభుత్వ విధానానికి పూర్తిగా అనుగుణంగానే ఉన్నదని అమెరికావిదేశాంగ ప్రతినిధి నేడు పత్రికా విలేఖరులతో చెప్పారు.

"అయితే ఆ యుద్ధంనుండి ఫ్రాన్సు విరమించుకోవడం ఆసేది అసంభవం. ఇండోచైనాసంగంలో ఫ్రాన్సుయొక్క దానికి లోబడివున్న మూడు ప్రభుత్వాల యొక్క ప్రయోజనాలతో అమెరికా ప్రయోజనాలూ, ఇతర "స్వేచ్ఛా" రాజ్యాల ప్రయోజనాలూ బాగా ముడి పడిఉన్నాయి.

అందువల్లనే అవసరమయితే అక్కడికి అమెరికా తన సేనలను పంపుతుం దని ఆ ఉన్నత ప్రభుత్వాధికారి అన్నాడు"ని విదేశాంగశాఖ ప్రతినిధి వివరించాడు.

"కమ్యూనిస్టుల బారినుండి ఇండోచైనాను కాపాడేందుకు మరేమార్గమూ లేకపోతే, అందుకోసం అమెరికా తన సేనల నక్కడికి పంపుతుంది"అని నిక్సన్ నిన్నటి తన ప్రసంగంలో విపులీకరించాడు.

కాని, ఆ అవసరం లేకుండానే ఇండోచైనాను కాపాడగలమనే విశ్వాసాన్నున్నాను.

"అయినా, ఒకవేళ ఫ్రాన్సు ఆ యుద్ధంలోనుంచి విరమించుకోవల్సొట్టయితే, అమెరికా తన సేనలను అక్కడికి తప్పకుండా పంపుతుంది.

ఆసియాలో ఇక సేరంగంలోనూ తిరోగమనాలకు ఎంతోమాత్రమూ వీల్లేదు. (ఇదేమాటలను మొన్న విసెక్ హూవర్ ఒక సందర్భంలో అన్నాడు.)

"సంప్రతింపులద్వారా ఇండోచైనా సమస్యను పరిష్కరించి బూకుకోవడం అంటే ఆదేశాన్ని కమ్యూనిస్టులకు అప్పగించడం అన్నమాటే," అని కూడా నిక్సన్ అన్నాడు.

ఇండోచైనా యుద్ధ విరమణకు అమెరికా విముఖత

పారిస్, ఏప్రిల్ 16

చైనాతో అమెరికాకు 'సంప్రతిష్ఠిక' మైన రాజకీయ అంగీకారం కుదరనిదే ఇండోచైనాలో యుద్ధ విరమణకు వీల్లేదని అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ మొన్నటి సంప్రతింపుల సందర్భంలో స్పష్టంచేశాడట. పారిస్‌లోని అమెరికన్ అధికారవర్గాలే ఈ విషయం తెలిపాయి.

అంతేకాదు. ఈ దిగువ విషయాలు కూడా స్పష్టం చేశాడట:

ఇండోచైనా భూభాగాన్ని ఏ మాత్రమూ కమ్యూనిస్టులకు అప్పగించడానికి వీల్లేదన్నాడు. ఇప్పుడు ఏ మాత్రం వారికి స్థావరం కల్పించినా, కాలక్రమేణా ఇండోచైనా సంపూర్ణంగా కబళించేస్తారని ఫ్రెంచి మంత్రులను భయపెట్టాడు.

ఆగ్నేయ ఆసియా – పశ్చిమ పసిఫిక్కు– వివ్యరక్షణ కూటమికి జెనీవా సమావేశంతో నిమిత్తం ఏమీ లేదని చెప్పాడు.

ఇండోచైనాలో లావోస్, కాంబోడియా, వియత్నాంలలోని ఫ్రెంచి కీలుబొమ్మ ప్రభుత్వాలు మూడూ ఆ కూటమిలో స్వతంత్ర ప్రభుత్వాలుగానే పాల్గొనాలట. అలా అయితే "వలస విధానం అంతరించిపోతుంద"ని వివరించాడు.

మహాబలేశ్వర్‌లో మే 8 నుంచి మూడురోజులపాటు అఖిలభారత తేనె పరిశ్రమదారుల మహాసభ జరుగుతుంది.

డీన్ బీన్ ఫూ రక్షణ శ్రేణులలో గండ్లు

హానోయ్, ఏప్రిల్ 17

ఉత్తర వియత్నాంలోని డీన్ బీన్ ఫూ దుర్గానికి, వాయవ్య దిక్కున దాని రక్షణ చరులకూ గల సంబంధాలను తెగగొట్టడానికి వియత్ మిన్ ప్రజాసేనలు నేడు అగ్నివర్షం కురిపించాయి. ఈ సెంటికి మధ్య కందకాలు తవ్వారట కూడా.

ప్రజాసేనలు డీన్ బీన్ ఫూ దుర్గానికి ప్రాణప్రదంగా ఉన్న విమానాశ్రయానికి అడ్డంగా, వెడుతు బాంబులు ప్రేల్చి ఒక పెద్ద కందకాన్నే ర్పరిచి, రోద్దిరోజులకిందటే దానినెందుకూ పనికి రాకుండా చేశాయి.

డీన్‌బీన్ ఫూ దుర్గం మధ్యను అమర్చిన 12 భారీ ఫిరంగులను రెండురోజుల కిందటే వియత్‌మిన్ ఫిరంగులు పూర్తిగా ధ్వంసం చేశాయి.

మొన్న 15 వ తేదీని తమ విమాన విధ్వంసక ఫిరంగులు అయిదు ఫ్రెంచి విమానాలపై దెబ్బ తీశాయని వియత్‌మిన్ రేడియో నేడు తెలిపింది.

పన్నులవ్యవస్థలో మార్పు వచ్చేయేడాదిపుంతవచ్చు

ప్రజాసభలో ఆర్థికమంత్రి దేశముఖ్ సూచన పద్దులన్నింటిపై వోటింగ్ సమాప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ, వచ్చేసారి బడ్జెట్టులను ప్రతిపాదించినప్పుడు పన్నుల వ్యవస్థలో మార్పులుండే అవకాశంగలదని నేడు ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ ప్రజాసభలో తన మంత్రిత్వపద్దుపై జరిగిన చర్చకు సమాధానం చెపుతూ సూచించారు.

ఈ వేళ ప్రజాసభ అన్ని పద్దులను, జనరల్ బడ్జెట్‌కు సంబంధించిన 2940 కోట్ల అప్రాప్రియేషన్ బిల్లుకు ఆమోదించింది.

శ్రీ దేశముఖ్ చర్చకు సమాధానం చెపుతూ మనదేశంలోని పన్నుల వ్యవస్థను గురించి పన్నుల విచారణ సంఘం జాగ్రత్తగా పరిశీలించుతున్నదనీ, ఈ సంవత్సరం ఆఖరుకు దాని ఫలితాలు బయటపడతాయనీ, అందువల్ల వచ్చే యేడాది ప్రతిపాదించబడే బడ్జెట్‌లలో అవసరమైన మార్పులు చేయవచ్చునని చెప్పారు.

చందా నివేదిక అనంతరం శ్రీ దేశముఖ్ ముఖ్యోపన్యాసం చేయడం ఇదే మొదటిసారి. వివిధ మంత్రిత్వ శాఖుల ఖర్చులపైన ఆర్థిక మంత్రి అజమాయిషీ ఎంతవర కుండాల్నా విషయమై శ్రీ దేశముఖ్ ఏమిచెప్పుతారని సభ్యులు నేడు ఆతురతతో ఎదురు చూశారు.

ఇతర మంత్రిత్వ శాఖలుచేసే ఖర్చులను ఆర్థిక మంత్రిత్వ శాఖ జాగ్రత్తగా పరిశీలించడం అవసరమని శ్రీ దేశముఖ్ అన్నారు. వ్యయానికి సంబంధించిన వ్యవహారాలలో ఆర్థికమంత్రి త్వరలాఖకు చెందిన ఊహగ్యోగులుపూర్తిగా తెలిశీదును పొంది ఉంటారు గాబట్టి ఖర్చు పెట్టిన ప్రతి ఒక్క రూపాయకు తగిన విలువ ఉండేట్లు వారు చూడగలుగుతారన్నారు.

ఖర్చులపై అజమాయిషీ

ఆయనింకా ఆలా అన్నారు:

జాతీయ ప్రణాళికను అమలుజరిపేం దుకు మనకుగల యావత్ శక్తినీ వినియోగించుతున్న ఈ రోజుల్లో ప్రతి ఒక్క పద్దుకు సంబంధించినఖర్చునుజాగ్రత్తగా తనిఖీ చేసుకోవడం అవసరం. అయితే ఆర్థిక మంత్రిత్వశాఖ తనిఖీ వలన ప్రక్రియలు ఆమలుజరగడం అలస్యం అవుతున్నదనే విమర్శ ఉంది. అయితే ఆ ఆలస్యాలకు నిజమైన కారణం లేమిటో తెలుసుకొనేందుకు నేను స్వయంగా పూనుకొనదలచాను. అలాంటిది జరుగకుండా ఎలాంటి చర్యలను తీసుకోవాలనేది కూడా పరిశీలించుతాను. అల్పమైన కారణాలతో జరిగే అలస్యాలను వెంటనే తొలగించవచ్చు.

ప్లానింగ్ అక్కౌంట్స్ కమిటీ, ఎస్టిమేట్స్ కమిటీ చేసిన సిఫార్సులన్నిటినీ దాదాపు ఆమలు జరుపుతున్నామని నేను సభవారికి హామీ యిస్తాను. ఈ కమిటీలు ఎంతో సహాయకారిగా పని చేశాయి. ఆర్థికమంత్రిత్వశాఖ తరపున ఈ కమిటీలకు అభినందనలు తెలుపుతున్నా.

రాష్ట్రాల ఖర్చుల పరిశీలన

రాష్ట్రాలు కేంద్రంనుండి ఆర్థిక సహాయం తీసుకొని చేసిన ఖర్చులను పరిశీలించేందుకు ఒక పార్లమెంటరీ కమిషన్ నియమించాలన్నీ శ్రీ తుల్షీదాస్ కిలాచంద్ సూచనను శ్రీ దేశముఖ్ నిరాకరించారు.

ఆడిట్ శాఖను, అక్కౌంట్సుశాఖను వేరుపరచాలన్న సమస్యనుగురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినంతవరకూ దీనిని మాత్రం ప్రాయంగా ఇనివరకే ఆమోదించడం కారాలు యివ్వాలని కన్వెన్షన్

ప్రపంచ ఉద్రిక్తత నివారణకు భారత ప్రజలసేవ

'ఇజ్వెస్తియా' ప్రశంస

లండన్, ఏప్రిల్ 18

"శాంతి కాముకులయిన భారత ప్రజల వైఖరి అంతర్జాతీయ ఉద్రిక్తతను త్యగించేందుకూ, వివిధసమస్యల శాంతియుత పరిష్కారానికి ఎంతో దోహదకర రంగా ఉన్నద"ని సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' నేడు అభినందించింది.

'ఇజ్వెస్తియా'వ్యాసాన్ని సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రసారించింది.

"శాంతిని బలపరుచడానికి భారత మహా ప్రజలు ఎంతో సేవచేస్తున్నారు."

"ప్రచ్ఛన్న యుద్ధపథకాలలోనూ, తమ ప్రపంచయుద్ధ స్థావరాల వ్యూహంలోనూ భారతదేశాన్ని ఇరికించేందుకు అమెరికా ప్రభుత్వం పన్నుతూన్న పన్నాగాలను కొనసాగనీయకుండా చేయగల భారత ప్రభుత్వవ్యవస్థల నన్నిటినీ ఆ ప్రజలు బలపరుస్తున్నారు".

"ప్రపంచ శాంతిని బలపరచడానికి భారతప్రజలు పూనిన దీక్ష, శాంతిరక్షణసహా, సామ్రాజ్యవాదులు తలపెడుతూన్న మరో యుద్ధానికి తమ తమ మాతృదేశాలు వేదికలు కాకుండా చేయడానికి, ఆసియా ప్రజలు సాగిస్తున్న పోరాటానికి ప్రజల నిదర్శనం" అని 'ఇజ్వెస్తియా' ప్రశంసించింది.

వివిధ రైల్వేలలో సౌకర్యాలకుధనం

3 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

1954 ఏప్రిల్ 1 నుంచి జరిగే సంవత్సరానికి వివిధ రైల్వేలలో సౌకర్యాలకు ఖర్చు పెట్టడానికి ఇండియాలోని 6 జోనల్ రైల్వేలు 3 కోట్ల రూపాయలు కేటాయించాయి. ఈ డబ్బు స్టేషన్లలోనూ, రైళ్ళలోను సౌకర్యాలకు ఖర్చు చేయబడుతుంది.

ఇందులో దక్షిణ రైల్వేకు 50 లక్షల రూపాయలు కేటాయించబడింది.

అనియా దేశాల మధ్య తంపులు పెట్టే కుట్ర

అగ్నేయ ఆసియా కూటమి నిర్మాణంపై సోవియట్ పత్రిక 'ప్రవదా' వ్యాఖ్య

మాస్కో, ఏప్రిల్ 16

"అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ తలపెట్టిన ఆగ్నేయ ఆసియా కూటమి, ఆసియాలో ఒక భాగాన్ని మిగిలిన భాగంపై కవ్వించడంకోసమే ఉద్దేశించబడింద"ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రవదా' నేడు వ్యాఖ్యానించింది.

"ఈ కూటమి సహాయంతో ఇండోచైనా యుద్ధాన్ని ఇతర రంగాలకుకూడా వ్యాపింప చేయాలని అమెరికాలోని యుద్ధోన్మాదుల పన్నాగం" అనిప్రవదా తెలిపింది.

"కాని, ఆసియా అంతటా "కమ్యూనిజానికి వ్యతిరేకంగా" పవిత్రపోరాటం సాగించాలన్న డల్లెస్ ప్రతిపాదన లండనులోనూ, పారిస్‌లోనూ ఎవ్వరికీ సమ్మతించకపోవడానికి, అందువల్ల అతని ప్రతిపాదనను ఉపసంహరించుకోవ లసిరావడానికి 'ప్రవదా' అన్నది.

బ్రిటిష్ లేబరుపార్టీలో విభేదాలు

ఆగ్నేయ ఆసియాఒప్పంద సమితి కూటమి నిర్మాణాన్నీ, పశ్చిమ ఐరోపా పునరాయుధీకరణనూ బ్రిటిష్ లేబరు పార్టీ నాయకవర్గం ప్రతిఘటించడం దుకు వినసవుగా, ఆపార్టీ కౌన్సిల్ నుండి అనురిద్ జోవాన్ రాజీనామా నిచ్చిన వార్తను సోవియట్ పత్రికలన్నీ నేడు ప్రముఖంగా ప్రచురించాయి.

"లేబరుపార్టీ సాధారణ సభ్యులు, బ్రిటిష్ ప్రజల భావాలకు అనుగుణంగా ఉన్న తమ ప్రస్తుత వైఖరిని చేవాగా, లేబరుపార్టీలోని అతని వర్గమూ, చిత్తశుద్ధితో, ఆచరణలోనూ అనుసరిస్తారో లేదో ఇకముందు చూడవలసి ఉంది" అని వ్యాఖ్యానించింది.

గుంటూరుకు కోకా సుబ్బారావుగారి రాక

వివిధ భవనాల పరిశీలన

గుంటూరు, ఏప్రిల్ 18

ఆంధ్ర హైకోర్టు స్థాపనకు ప్రత్యేక కార్యకారిగానియమించబడిన శ్రీ కోకా సుబ్బారావుగారు నేడిక్కడకువచ్చి, నగరంలోని వివిధ భవనాలను సందర్శించారు. వీరికి పాయుంత్రం బార్ అసోసియేషన్ వారు తేనేటివిందు చేస్తున్నారు.

(వి. ఏ)

11 మంది సభ్యులతోకూడిన అమెరికన్ వ్యవసాయ వస్తుక ప్రతినిధివర్గం బొంబాయి చేరుతుంది.

◆ ◆ ◆

అఖిలభారత ప్రజాసోషలిస్టుపార్టీ జనరల్ కౌన్సిల్ మే 29, 30, 31 లలో ఇందోర్‌లో సమావేశమవుతుంది.

ఇండోచైనా యుద్ధ విరమణకు గాంధీ సంతాపం

ఇండోచైనా యుద్ధ విరమణకు అమెరికా విముఖత

విజయవాడ రేడియో కేంద్రం అభివృద్ధి

50 కిలోవాట్ల ట్రాన్స్‌మీటర్ నెలకొల్పాలని ఆంధ్రనినుమా వ్యాపారస్తుల కన్వెన్షన్ విజ్ఞప్తి

కర్నూలు, ఏప్రిల్ 18

విజయవాడలో 50 కిలోవాట్లట్రాన్స్‌మీటర్ యుక్త నేవ్ ట్రాన్స్‌మీటర్ సెట్టు దానికి అనుబంధంగా కర్మాగులలో స్టూడియో సెట్టు ఆంధ్రలో తెక్షణం రేడియో ప్రసార సౌకర్యాలు అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ, ఆంధ్ర సినిమా వ్యాపారస్తుల ప్రత్యేక కన్వెన్షన్ నిన్న నాయంత్రం తీర్మానించింది. వాహినీ స్టూడియోయు సంబంధించిన శ్రీ వి. యన్. దాస్. అధ్యక్షత వహించారు.

రేడియోలో సినిమాసంగీతాన్ని ఆపివేసినందుకు, ప్రథమ పంచవర్ష ప్రణాళికలో తెలుగు ప్రాంతంలో బ్రాడ్‌కాస్టింగ్ సౌకర్యాల ప్రస్తావ్తి లేనందుకు కన్వెన్షన్ ప్రభుత్వాన్ని విమర్శించింది. విజయవాడ రేడియో విషయంలో, ఫలిత ప్రయత్నమేమీలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

ఆంధ్రబిల్లు, కనీసవేతనాల బిల్లు, భూస్వామిశిలబిల్లు, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ బిల్లు, హిందూవివాహాల బిల్లు, హిందూవివాహాల విడాకుల బిల్లు, కంసేనీల బిల్లు, హైకోర్టు జడ్జీలబిల్లు మున్నగునవి ఈ సమావేశంలో ఆమోదించుకోవాలన్నముఖ్యమైన బిల్లులు,

ప్రసంగించారు

ఆగ్నేయాసియా కూటమి: భారత ప్రభుత్వ వైఖరి

ఈజిప్టు ప్రధానిగా తిరిగి నాజర్ నియామకం

ఫ్రెంచివారి నిరంకుశ ప్రతిపాదనపై శ్రీ సుబ్బయ్య వ్యాఖ్య

ఇండోచైనా యుద్ధ విరమణకు అమెరికా విముఖత

ప్రపంచ ఉద్రిక్తత నివారణకు భారత ప్రజలసేవ

ఇండోచైనా యుద్ధ విరమణకు గాంధీ సంతాపం

1954 ఏప్రిల్ 19 సోమవారం
జయ సంవత్సర
చైత్ర – బహుళ
పాడ్యమి ప. 11-48
స్వాతి సా. 4-43

విశాలాంధ్ర

19-4-54 సోమవారం

హైడ్రోజన్ బాంబు విధ్వంసక ఫలితాలు

మార్చి 26 వ తేదీని అమెరికా ప్రభుత్వం పసిఫిక్ మహాసముద్రంలో రెండవ సారిజరిపిన హైడ్రోజన్ బాంబు ప్రయోగంవల్ల నష్ట మేమీ కలుగదనీ, ఆవిధమైన రక్షణకు అన్నియేర్పాట్లూ చేశామనీ అమెరికా ప్రభుత్వాధికారులు తెలియజేశారు. కాని కొద్ది రోజుల్లోనే దాని విష ఫలితాలు బయటపడ నారంభించాయి.

బాంబు పేలిన స్థలానికి 1000 మైళ్ళదూరంలో జంతువులకు రేడియో ధార్మిక కిరణాలు సోకినట్లు జపాను శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. అమెరికా తూర్పుతీరంలోఉన్న చికాగో నగరంలో కూడా రేడియో ధార్మికశక్తి 100రెట్లు హెచ్చిందనీ, అయితే మనుష్యుల ప్రాణాలకది హాని కలుగజేయదనీవాల్టర్ మాక్రోన్ అను అమెరికన్ శాస్త్రజ్ఞుడు తెలియజేశాడు. తాజా వార్తల ప్రకారం జపాన్‌లోని పెద్దనగరాలలో ఒకటైన ఒసాకాలో మొన్నటి రోజున రేడియో ధార్మిక ధూళి వర్షించడంవల్ల చెట్లు ఆకులు, పువ్వులు మాడి పోయాయట. ఒసాకా మార్కెట్లో అమ్మే సరకులన్నీ విషపూరితమై యుండవచ్చునని ఒక జపాన్ శాస్త్రజ్ఞుడు తెలియజేశాడు.

దీన్నిబట్టి హైడ్రోజన్ బాంబు ప్రయోగాలు మానవ జాతిని ఎంత నిస్సహాయ స్థితికి తెస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు.

అమెరికా అధికారులు అకస్మాత్తుగా పసిఫిక్ మహా సముద్రంలో హైడ్రోజన్ బాంబులు పేల్చడం, ఆ తర్వాతనే ప్రపంచానికా విషయం తెలియజేయడం, పారిపాటి అయిపోయింది. ప్రతిసారీ వాటి విధ్వంసక శక్తిని హెచ్చిస్తున్నారు కూడా. ఆటవిక మానవుడు కూడా ప్రదర్శించనంతటి హేయచిక ప్రవృత్తితో అమెరికన్ పాలకులు వ్యవహరిస్తున్నారు. మానవ నాగరకతను, మానవ జీవితాన్ని కాపాడదలచుకున్న వారెవరూ ఈ ప్రయోగ చర్యలను సహించి తీరకూడదు.

పసిఫిక్ మహా సముద్రంలో ఒక ప్రాంతానికే పరిమితమై ఈ ప్రయోగ చర్యలను పరిమితం చేయడంవలనైనా ప్రయోజనం లేదు. ఈ ప్రయోగాలను పరిపూర్ణంగా నిషేధించడమే మానవ జాతి భద్రతకు ఏకైక మార్గం.

అమెరికాకు చర్చిల్ ప్రభుత్వపు లొంగుబాటు

హైడ్రోజన్ బాంబు విషయమై అమెరికా పన్నాగాలు

లండన్, ఏప్రిల్ 16

బ్రిటిష్ కార్మికోద్యమం హైడ్రోజన్ బాంబు నిషేధాన్ని పూర్తిగా సమర్థించాలని బ్రిటిషు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి హరిపాల్ సింగ్ కోచర్ విజ్ఞప్తి చేశారు.

హారీపాలిట్ బ్రిటిషు కమ్యూనిస్టు పార్టీ 28వ మహానభలలో ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు: "లేబర్ పార్టీ కౌన్సిల్ నుండి అనూరిన్ బెవాన్ రాజీనామా లేబర్ పార్టీ సభ్యులు శాంతిని ఎంతగా వాంఛిస్తున్నదీ తెలుపుతుంది. "తక్షణ ప్రతీకార చర్యలు అనే" డ్యులెస్ విధానం బట్టి చైనా, రష్యాలపై హైడ్రోజన్ బాంబులు వేసి మానవ ప్రపంచయుద్ధాన్ని ప్రారంభించాలనే అమెరికా వాంఛను ప్రతిబింబిస్తున్నది. బ్రిటను ఈ యుద్ధోన్మాద కుట్రలను భగ్నం చెయ్యడానికి శాయశక్తులా కృషిచేయాలి. లేకపోతే బ్రిటనూ ఇతర దేశాలూ నాశనమై పోతాయి.

హైడ్రోజన్ బాంబు ప్రయోగాలను నిలిపివేయమని కన్సర్వేటివ్ ప్రభుత్వం అమెరికాను చెప్పి నిరాకరించినందుకే కన్సర్వేటివ్ ప్రభుత్వపు నీచమైన లొంగుబాటును తెలియజేస్తుంది.

అమెరికా చర్చిల్ ప్రభుత్వపు లొంగుబాటు

హైడ్రోజన్ బాంబు విషయమై అమెరికా పన్నాగాలు

హారీపాలిట్ బ్రిటిషు కమ్యూనిస్టు పార్టీ 28వ మహానభలలో ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు: "లేబరుపార్టీ కౌన్సిల్ నుండి అనూరిన్ బెవాన్ రాజీనామా లేబర్ పార్టీ సభ్యులు శాంతిని ఎంతగా వాంఛిస్తున్నదీ తెలుపుతుంది. "తక్షణ ప్రతీకార చర్యలు అనే" డ్యులెస్ విధానం బట్టి చైనా, రష్యాలపై హైడ్రోజన్ బాంబులు వేసి మానవ ప్రపంచయుద్ధాన్ని ప్రారంభించాలనే అమెరికా వాంఛను ప్రతిబింబిస్తున్నది. బ్రిటను ఈ యుద్ధోన్మాద కుట్రలను భగ్నం చెయ్యడానికి శాయశక్తులా కృషిచేయాలి. లేకపోతే బ్రిటనూ ఇతర దేశాలూ నాశనమై పోతాయి.

హైడ్రోజన్ బాంబు ప్రయోగాలను నిలిపివేయమని కన్సర్వేటివ్ ప్రభుత్వం అమెరికాను చెప్పి నిరాకరించినందుకే కన్సర్వేటివ్ ప్రభుత్వపు నీచమైన లొంగుబాటును తెలియజేస్తుంది.

ఆఫ్ఘనిస్తాన్ విషయమై అమెరికా పన్నాగాలు

లండన్, ఏప్రిల్ 16

"మధ్యప్రాచ్యంలో నిర్మించబడుతున్న సైనిక కూటమిలో ఆఫ్ఘనిస్తాన్‌నుకూడా ఇరికించుటానికి కొన్ని వర్గాలు కుట్రలు పాల్పడుతున్నాయని సోవియట్ వార్తా సంస్థ 'టాస్' నేడు బయట పెట్టింది.

"ఆఫ్ఘనిస్తాన్‌తో 'సన్నత్తో ముగు సహకారాన్ని' సాధించేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని కరాచీలో అంతా బాహాటంగానే అనుకుంటున్నారు" అని 'టాస్' కరాచీ విలేఖరి రాశాడు.

"మధ్యప్రాచ్య కూటమిలో ఆఫ్ఘనిస్తాన్‌ను ఇరికించడానికి బ్రిటను చూస్తున్న ప్రయత్నాలను దృష్టిలో పెట్టుకొనే ఇలా అంటున్నారు. ఆ కూటమి నిర్మాణానికై ప్రయత్నాలు మహా చురుకుగా సాగుతున్నా"యని టాస్ తెలిపింది.

కాబూల్‌లోని పాక్ రాయబారి ఆఫ్ఘనిస్తాన్‌లో రోడ్ల నిర్మాణానికి, విమ్యుచ్ఛక్తి సరఫరాకు పాక్ సహాయం విషయమై చర్చలకుఆఫ్ఘన్ ప్రభుత్వాన్ని ఆహ్వానించాడని, "అమెరికా సలహా మీదనే ఈ సూచన చేయబడిందని 'పాకిస్తాన్ టైమ్స్' పత్రిక తెలిపిందని 'టాస్' విలేఖరి రాశాడు.

శత్రువు భాష అయిన ఇంగ్లీషుపై ద్వేషం

III

విప్లవం ముగిసి మూడుతరాలు గడచినా పురువని ఐరిష్ పృద్ధ విప్లవ వనిత

అన్నామలైనగర్, ఏప్రిల్ 16

విప్లవం ముగిసి మూడు తరాలు గడచి పోయినప్పటికీ ఒక వృద్ధ ఐరిష్ విప్లవ వనిత తన శత్రువు భాష అయిన ఇంగ్లీషును ఇప్పటికీ ద్వేషించడం మానలేక పోతున్న విషయాన్ని అఖిలభారత రచయితల మహానభలో ప్రధాని నెహ్రూ నేడు బయట పెట్టి అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించారు.

భాష విషయంలో ప్రజలకు ఎంతటి పట్టుదల, ఉద్రేకం ఉంటుందో చూపడానికి శ్రీ నెహ్రూ తనకు ఒక ఐరిష్ విప్లవ నాయకురాలు వ్రాసిన జాబును సభలో చదివి వినిపించారు.

నాలుగు రోజుల కిందట తనకు ఇంగ్లీషు భాషలో వచ్చిన ఆ లేఖలో ఆమె ఈవిధంగా వ్రాసింది:

"నా శత్రువు భాషలో వ్రాయనలసి వచ్చినందుకు నేను చాల విచారిస్తున్నాను."

ఆమె మొట్టమొదట తన స్వభాష అయిన గాలిక్‌లో వ్రారంభించి, అది నెహ్రూకు అర్థంకాదనే ఉద్దేశ్యంతో తన కష్టం లేకుండానే ఇంగ్లీషులో ఆమె ఈ జాబును వ్రాసింది.

పాక్-అమెరికన్ సంధికి వ్యతిరేకత

బరోడాలో రాష్ట్రీయ కన్వెన్షను జరపడానికి సన్నాహాలు

బరోడా, ఏప్రిల్ 17

పాకిస్తాన్ –అమెరికా సైనిక సంధి పట్ల వ్యతిరేకతను తెలియజేయడానికీ, అంతర్జాతీయ ఉద్రిక్తత పరిస్థితిని తగ్గించేందుకు మార్గాల నన్వేషించడానికీ, ఏప్రిల్ 26వ తేదీన ఇక్కడ జరుగనున్న గుజరాత్ రాష్ట్రీయ కన్వెన్షన్‌కు గుజరాత్‌లోని వివిధ ప్రాంతాలనుండి దాదాపు 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలుస్తోంది.

ఈ కన్వెన్షను అఖిల భారత శాంతి సంఘ ఉపాధ్యక్షుడు మేజర్ జనరల్ సోఖే అధ్యక్షతే వహిస్తారు. ప్రఖ్యాత గుజరాతీ రచయిత శ్రీ రామన్‌లాల్ వసంత్‌లాల్ దేశాయి కన్వెన్షన్‌కు ఆహ్వాన సంఘాధ్యక్షుడుగా పని చేస్తున్నారు.

ఫ్రెంచి వలస ప్రజల పోరాటంపట్ల సానుభూతి

విజయవాడ కేరళసమాజం తీర్మానం

విజయవాడ, ఏప్రిల్ 17

స్థానిక కేరళ సమాజం సాధారణ సమావేశం నేటి సాయంత్రం 6.00 లకు జరుపబడింది. పి. టి. వి. స్థానిక శాఖ ఎడిటరు ఎ. వి. శ్రీనివాసన్ గారు అధ్యక్షతే వహించారు. వివిధ విషయాలను చర్చించిన మీదట, భారత దేశంలోని ఫ్రెంచివలస ప్రాంతాలలోని ప్రజలు మాతృదేశంలో విలీనం కావాలని జరుపుతున్న పోరాట సందర్భంలో సత్యాగ్రహులపై ఫ్రెంచి సామ్రాజ్య వాదులు సాగిస్తున్న హింసాకాండను నిరసిస్తూ ఇప్పటికే విమర్శం గావింప బడిన ప్రాంతాలను భారత ప్రభుత్వంలో విలీనం చేసుకోడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని నెహ్రూను కోరుతూ యన్. యన్. శంకరన్ గారు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఏక గ్రీవంగా ఆమోదింప బడింది.

ఫ్రెంచి సామ్రాజ్యవాదుల దుష్టపరిపాలనా విధానం

ఇండియాలో విలీనీకరణకై పుదుచ్చేరి ప్రజల పోరాటం

ఈ రోజులలో పుదుచ్చేరి వెళ్ళిన వారికి రెండు విషయాలు స్పష్టంగా గోచరిస్తాయి. ప్రజలు ఆర్థికంగా ఎన్నో కడగండ్ల పాలయ్యారనేది ఒకటి. రెండోది ఈ దుస్థితికి విముగుడు ఇండియాలో పూర్తిగా విలీనమై పోవడమే ఏకైక ఉన్నమ మార్గమని ఈ ప్రజలు గుర్తించడం. అసలు పరిస్థితి ఇది అయితే, ఫ్రెంచి సామ్రాజ్యవాదులు వక్రభాష్యం చెప్పడం ప్రారంభించారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడం చేతనే ప్రజలు విలీనీకరణను కోరుతున్నారనీ, ఫ్రెంచి ఇండియాలో పరిస్థితుల ఆశ్చికంగా ఇంతే విమనింపజేయడానికి కారణం ఇండియన్ యూనియన్ ప్రభుత్వ విధానాలేనని వీరు వాదిస్తున్నారు.

ఇందులో మొదటి ఆరోపణ శుద్ధ అబద్ధమని ప్రపంచం అందరికీ తెలుసు. పుదుచ్చేరి ప్రజలు మొదటినుంచీ కూడారెళ్ళ రెండంప్రమేయంలేకుండా వెంటనే విలీనీకరణ జరగాలని కోరుతూనే వచ్చున్నారు. భారత స్వాతంత్ర్య సిద్ధిని వారెంతగా హర్షించారో మూత్తదేశంతో విలీనీకరణను వారెంత మనస్ఫూర్తిగా వాంఛిస్తున్నారో ఇప్పుడు కొత్తగా చెప్పవలసిన పనిలేదు.

అయితే ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ప్రజా వాంఛనుఅణగద్రొక్కడం కోసం ఫ్రెంచి కుటుంబాలను నుస్థిరంచేయడం కోసం కృషకంగా సమృద్ధి పరిస్థితులను కల్పించారు. భూమ్మాన కష్టకన్ సుంకాలు తీసి వేసటు చేయడమే కాకుండా పుదుచ్చేరి వెళ్ళే డబ్బు రండు కేసులూ పోను చేసుకోవచ్చు వనే భావాన్ని ప్రేమ్ కల్పించారు. అయితే ఈ అన్యాయపు పరిస్థితి ఆర్నె కాలం నిలవలేదు. అచిరకాలంలోనే అన్నింటికి కరువు వీర్మడింది. ఫ్రెంచి కాలకుల విచిత్రాలవల్ల పరిస్థితి అతిశా అస్తవ్యస్తమై పోయింది.

1949 ఏప్రిల్ 1వ తేదీని యూనియన్ సముద్ర సుంకాలు రద్దు చేయబడ్డాయి. ఫ్రెంచి ఇండియా సరిహద్దులలో భూమ్మాన్నావరిగి కిట్టుబాట్లు సుంకాల విధింపు ప్రారంభమైనది. ఇందువల్ల నిత్యవసరములు, కరన్సీ నియంత్రణలు ఏమీ లేని పుదుచ్చేరికి ప్రతీక్ష్ణ కొరత ఏర్పడింది. ఫ్రెంచి కాలకుల విచిత్రాలవల్ల పరిస్థితి అతిశా అస్తవ్యస్తమై పోయింది.

నోరూరేది. వారందుకే ఒక్క పత్రం లేకుండా విచ్చలవిడిగా ఆఫ్ఘ లిచ్చి ఇండోచైనా బ్యాంకు ఎంతో ప్రోత్సాహమిచ్చింది.

కరెన్సీ పెంపకం

ఇందుకోసం కరెన్సీని ఎనిమిది రెట్లు పెంచింది. ఈ బ్యాంకు వ్యవహారాలను ప్రభుత్వం ఏ విధంగానూ అదుపు చేయలేక పోయింది. సైగా ఈ బ్యాంకు చర్యలను సమర్థించడం మొదలు పెట్టినది. ఆ తరువాత ఈ బ్యాంకు బంగారాన్ని దిగుమతి చేసి అమ్మడం ప్రారంభించింది. ఈ పని అంతర్జాతీయ వాణిజ్యానియమావళికి విరుద్ధమైనప్పటికీ ఈ బ్యాంకు అవలంబించిన ఈ విధానంవల్ల, బంగారం, వజ్రాలు, బట్టలు, విలాస వస్తువులు, సారాయిలు ఆహార పదార్థాలు, ఒకటేమిటి అన్ని కొల్లలు కొల్లలుగా పుదుచ్చేరిలోకి దిగుమతి అవడం ప్రారంభమైంది. సైగా పాస్ ఏర్పాట్ల ప్రకారం ఇండియన్ యూనియన్ నుంచి 620 వేల రూపాయిలు ఏకముగ్గంగా ఫ్రెంచి ఇండియా ప్రభుత్వానికి ముట్టింది. సైగా పన్ను విధింపు నామమాత్రంగా ఉండేది. అందు చేతఈ విధంగా దొంగలరంగా దిగుమతి చేయబడిన సరుకును ఏదోవిధంగా సరిహద్దులను దాటించి ఇండియన్ యూనియన్‌కు చేరవేసుకోగల్గిన వారికి లాభాలు కుప్పలుగా తరిసే పరిస్థితి వీర్మడింది. అంటే ఇండియన్ యూనియన్ కస్టమ్స్ అధికారులు కళ్లు మూసుకు కూర్చున్నారనికాదు. పుదుచ్చేరిలో అంతా కొంచెమూ గొబ్బో కస్టమ్స్ అధికారుల కనుమురిగి దొంగవ్యాపారం చేసే వారని చెప్పడమే నా లక్ష్యం. ఫలితంగా ప్రజలు అన్ని వర్గాలలో సైతిక పతనం పరాకాష్ఠం చెందింది. ఆ తరువాతనే ప్రజలలో దేశభక్తి ప్రజ్వరించింది. అయితే ఫ్రెంచివారు ఈ పరిస్థితిని తెలుకుంటూనే వినియోగించుకోవడానికి చూచారు. పుదుచ్చేరిని గొంతవత్తుల "కిష్టల్"గా రెమి గుప్పటిలో ఉంచుకోవాలని చూశారు.

పదవులపై మోజు చేసేవారి పలస

ఈ సమయంలో ఆశ్చర్యంగా అందరు చేతులలోకి నాలుగేసి ముక్కలు వస్తున్నాయి. కాని ఇందుకు భిన్నమైన అంతా ప్రభుత్వానికి దక్కలేదు. నిజం చెప్పాలంటే ప్రభుత్వం నిజాయితీ గల వారి కెవ్వరికి ముఖ్యమంత్రి పదవి లభించలేదు. ఇది ఇలా ఉండగా ఇండోచైనా బ్యాంకితో సహా పుదుచ్చేరిలో వ్యాపారులందరూ ఇండియన్ కరెన్సీ కావాలని పట్టుబట్టడం ప్రారంభించారు. దాంతో ప్రజలలో అలజడి బయలు దేరింది. పాండిచ్చేరినుంచి ఇద్దరు నిపుణులు వచ్చి పరిస్థితినంతా పరిశీలించారు. వారి సలహా ప్రకారం వస్తువినియయ విధానాన్నాంశాన్ని ఎగుమతి దిగుమతులు బయటవారని నిషేధించడం జరిగింది. దాని వల్ల వీళ్ళాట్టు అంతా సర్దుబాటు అయింది. ప్రస్తుతం ఇండియన్ యూనియన్ నుంచి ఎగుమతి అయిన వస్తువులను చట్టంగతంగా తీసుకోవడానికి కావలసిన కరెన్సీ పుదుచ్చేరి వర్తకులకులభించకుండాపోయింది. ఈ విధంగా ఒక స్వతంత్ర నేవు పట్టణంలో వ్యాపారమంతా స్తంభించిపోగా, కరెన్సీ కరువుతో ప్రజలు అల్లాడిపోవడం ప్రారంభమైంది. ఇంతలో కొరియాలో యుద్ధం మొదలైంది. ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. చాంతో ఆర్థికమాంద్యం శాశ్వతమైంది. ఫలితంగా నియోద్యోగం ప్రబలింది. వేరు గతిలేక వేలకొలది ప్రజలు పుదుచ్చేరి వదలి పెట్టి వెళ్ళిపోయారు.

ఇది ఇలా ఉండగా ప్రభుత్వానికి కూడా డబ్బుకొరత వీర్మడింది. మొదట్లో అంతా సవ్యంగా ఉన్నప్పుడు వీడాడికి ఈ డబ్బు అంతా పెట్టి ఒక ఉద్యోగం మెప్పు సంపాదించడంకోసం ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం వారి జీతాలను అనేక రెట్లు పెంచివేసింది. కాని 1951-54 సంవత్సర బడ్జెట్‌లో చాలా లోటు కనబడింది. దిగుమతుల సుంకం పూర్తిగా లేకపోయింది. అందుచేత గత్యంతరంలేక ప్రజలపై పన్నులు విధించడానికి పూనుకుంది. అప్పటికిబడ్జెట్‌లో ఇంకా చాలా లోటు మిగిలే ఉంది. పాకిస్తాన్ నుంచి సహాయం సంపాదించడానికి ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం గట్టి ప్రయత్నమే చేసింది. కాని లాభం లేకపోయింది. ఈకొత్త పన్నులను ఇమ్ము కోడానికి ప్రజల దగ్గరకూడా డబ్బు లేకపోగా, యూనియన్ కరెన్సీ పుచ్చుకొని వెళ్లిపోయి ఇప్పటికీ అక్క డే పాట్లు పోసు కుంటున్నారు. పదకొండువేల కుటుంబాలవారు ఇలా వలస వెళ్లిపోయారు.

1952 వరకు పరిస్థితి ఇలా ఉంది. ఆతరువాత క్రమంగా తీసికట్టు ప్రారంభమైంది. పుదుచ్చేరికి ఈవిధంగా విదేశీ కరెన్సీలను తరలించడంవల్ల తమ స్వదేశంలో వస్తకం దెబ్బతింటున్నదని వ్యాపారులు గుర్తించారు. దాంతో డాలర్లు, షిల్లింగ్‌లు, పౌండ్ ప్రాంతాలు సుఫరాను తెగించివేశారు. కాని దిగుమతులను అదుపు చేయడానికి పూనుకోలేదు. దాంతో దిగుమతిదారులు ఇండోచైన్ కరెన్సీని ఎక్కువగా ఎగుమతిచేసి డాలర్లతో బ్లాక్ మార్కెట్ ప్రారంభించి దిగుమతులను రెట్టింపు చేశారు. ఈ కరెన్సీ కంట్రోల్‌వల్ల డాలర్లకు గిరాకీ పెరిగింది. అంతర్జాతీయంగా బ్లాక్ మార్కెటింగ్ ప్రారంభమైంది. దాంతో వ్యాపారులలో గిజగిజ ప్రారంభమైంది. అందుచేత కట్టుబిట్టమైన చర్యలను తీసుకోవడం వ్యాపారులకు తప్పనిసరి అయింది.

ఇదిఇలావుండగా 1953 ఏప్రిల్ 3వ తేదీన మాడ్రోఫుట్టం ప్రారంభమైంది. ఇండియాను కరెన్సీతోసహా అన్ని విదేశాల కరెన్సీలకు కొంతకోటా నిర్ణయమైంది. సైగా ఫలానా కరెన్సీతోనే ఫలానా సరుకులుమాత్రమే దిగుమతి చేసుకోవాలనికూడా నిర్ణయించబడింది.

నిత్యజీవితావసర వస్తువుల దిగుమతి నిలిపివేత

ఈ విధంగా దిగుమతులను నిగ్రహించడంవల్ల విలాస వస్తువులకు కొంత కొరతవీర్మడినప్పటికి, ఆహారపదార్థములు బియ్యం, పప్పులు, నూనె వగైరా నిత్య జీవితావసర వస్తువుల దిగుమతులు పూర్తిగా నిలిపివేయబడ్డాయి. ఆహార పదార్థాల దిగుమతులను ఆపివేసిన ఫ్రాన్సు ప్రభుత్వం డాలర్ల నిలవకు సంబంధించిన నూనె మార్కెట్ దిగుమతులను ఆపివేయలేదు. దాంతో ఇండియన్ కరెన్సీకి గిరాకీ వీర్మడింది. నూటికి 15 రూపాయిల వరకు ప్రీమియమ్ చెల్లించవలసివచ్చేది. ఇది ఇలా ఉండగా ఇండోచైనా బ్యాంకితో సహా పుదుచ్చేరిలో వ్యాపారులందరూ ఇండియన్ కరెన్సీ కావాలని పట్టుబట్టడం ప్రారంభించారు. దాంతో ప్రజలలో అలజడి బయలు దేరింది. పాండిచ్చేరినుంచి ఇద్దరు నిపుణులు వచ్చి పరిస్థితినంతా పరిశీలించారు. వారి సలహా ప్రకారం వస్తువినియయ విధానాన్నాంశాన్ని ఎగుమతి దిగుమతులు బయటవారని నిషేధించడం జరిగింది. దాని వల్ల వీళ్ళాట్టు అంతా సర్దుబాటు అయింది. ప్రస్తుతం ఇండియన్ యూనియన్ నుంచి ఎగుమతి అయిన వస్తువులను చట్టంగతంగా తీసుకోవడానికి కావలసిన కరెన్సీ పుచ్చుకొని వెళ్లిపోయి ఇప్పటికీ అక్క డే పాట్లు పోసు కుంటున్నారు. పదకొండువేల కుటుంబాలవారు ఇలా వలస వెళ్లిపోయారు.

1952 వరకు పరిస్థితి ఇలా ఉంది. ఆతరువాత క్రమంగా తీసికట్టు ప్రారంభమైంది. పుదుచ్చేరికి ఈవిధంగా విదేశీ కరెన్సీలను తరలించడంవల్ల తమ స్వదేశంలో వస్తకం దెబ్బతింటున్నదని ఫ్రాన్సులో అధికారులు గుర్తించారు. దాంతో డాలర్లు, షిల్లింగ్‌లు, పౌండ్ ప్రాంతాలు సుఫరాను తెగించివేశారు. కాని దిగుమతులను అదుపు చేయడానికి పూనుకోలేదు. దాంతో దిగుమతిదారులు ఇండోచైన్ కరెన్సీని ఎక్కువగా ఎగుమతిచేసి డాలర్లతో బ్లాక్ మార్కెట్ ప్రారంభించి దిగుమతులను రెట్టింపు చేశారు. ఈ కరెన్సీ కంట్రోల్‌వల్ల డాలర్లకు గిరాకీ పెరిగింది. అంతర్జాతీయంగా బ్లాక్ మార్కెటింగ్ ప్రారంభమైంది. దాంతో వ్యాపారులలో గిజగిజ ప్రారంభమైంది. అందుచేత కట్టుబిట్టమైన చర్యలను తీసుకోవడం ఫ్రాన్సుకు తప్పనిసరి అయింది.

ఇదిఇలావుండగా 1953 ఏప్రిల్ 3వ తేదీన మాడ్రోఫుట్టం ప్రారంభమైంది. ఇండియాను కరెన్సీతోసహా అన్ని విదేశాల కరెన్సీలకు కొంతకోటా నిర్ణయమైంది. సైగా ఫలానా కరెన్సీతోనే ఫలానా సరుకులుమాత్రమే దిగుమతి

శ్రీ బి. ముత్తు కుమరప్పరెడ్డియార్

(కౌన్సిలర్, పుదుచ్చేరి)

చేసుకోవాలనికూడా నిర్ణయించబడింది.

నిత్యజీవితావసర వస్తువుల దిగుమతి నిలిపివేత

ఈ విధంగా దిగుమతులను నిగ్రహించడంవల్ల విలాస వస్తువులకు కొంత కొరతవీర్మడినప్పటికి, ఆహారపదార్థములు బియ్యం, పప్పులు, నూనె వగైరా నిత్య జీవితావసర వస్తువుల దిగుమతులు పూర్తిగా నిలిపివేయబడ్డాయి. ఆహార పదార్థాల దిగుమతులను ఆపివేసిన ఫ్రాన్సు ప్రభుత్వం డాలర్ల నిలవకు సంబంధించిన నూనె మార్కెట్ దిగుమతులను ఆపివేయలేదు. దాంతో ఇండియన్ కరెన్సీకి గిరాకీ వీర్మడింది. నూటికి 15 రూపాయిల వరకు ప్రీమియమ్ చెల్లించవలసివచ్చేది. ఇది ఇలా ఉండగా ఇండోచైనా బ్యాంకితో సహా పుదుచ్చేరిలో వ్యాపారులందరూ ఇండియన్ కరెన్సీ కావాలని పట్టుబట్టడం ప్రారంభించారు. దాంతో ప్రజలలో అలజడి బయలు దేరింది. పాండిచ్చేరినుంచి ఇద్దరు నిపుణులు వచ్చి పరిస్థితినంతా పరిశీలించారు. వారి సలహా ప్రకారం వస్తువినియయ విధానాన్నాంశాన్ని ఎగుమతి దిగుమతులు బయటవారని నిషేధించడం జరిగింది. దాని వల్ల వీళ్ళాట్టు అంతా సర్దుబాటు అయింది. ప్రస్తుతం ఇండియన్ యూనియన్ నుంచి ఎగుమతి అయిన వస్తువులను చట్టంగతంగా తీసుకోవడానికి కావలసిన కరెన్సీ పుచ్చుకొని వెళ్లిపోయి ఇప్పటికీ అక్క డే పాట్లు పోసు కుంటున్నారు. పదకొండువేల కుటుంబాలవారు ఇలా వలస వెళ్లిపోయారు.

1952 వరకు పరిస్థితి ఇలా ఉంది. ఆతరువాత క్రమంగా తీసికట్టు ప్రారంభమైంది. పుదుచ్చేరికి ఈవిధంగా విదేశీ కరెన్సీలను తరలించడంవల్ల తమ స్వదేశంలో వస్తకం దెబ్బతింటున్నదని ఫ్రాన్సులో అధికారులు గుర్తించారు. దాంతో డాలర్లు, షిల్లింగ్‌లు, పౌండ్ ప్రాంతాలు సుఫరాను తెగించివేశారు. కాని దిగుమతులను అదుపు చేయడానికి పూనుకోలేదు. దాంతో దిగుమతిదారులు ఇండోచైన్ కరెన్సీని ఎక్కువగా ఎగుమతిచేసి డాలర్లతో బ్లాక్ మార్కెట్ ప్రారంభించి దిగుమతులను రెట్టింపు చేశారు. ఈ కరెన్సీ కంట్రోల్‌వల్ల డాలర్లకు గిరాకీ పెరిగింది. అంతర్జాతీయంగా బ్లాక్ మార్కెటింగ్ ప్రారంభమైంది. దాంతో వ్యాపారులలో గిజగిజ ప్రారంభమైంది. అందుచేత కట్టుబిట్టమైన చర్యలను తీసుకోవడం ఫ్రాన్సుకు తప్పనిసరి అయింది.

ఇదిఇలావుండగా 1953 ఏప్రిల్ 3వ తేదీన మాడ్రోఫుట్టం ప్రారంభమైంది. ఇండియాను కరెన్సీతోసహా అన్ని విదేశాల కరెన్సీలకు కొంతకోటా నిర్ణయమైంది. సైగా ఫలానా కరెన్సీతోనే ఫలానా సరుకులుమాత్రమే దిగుమతి

ప్రజాసోషలిస్టుపార్టీ నుంచి రాజీనామా పరంపరలు

III

తిరువాన్కూర్ - కొచ్చిన్‌లో పార్టీనాయకుల ద్రోహానికి నిరసన సూచకంగా

[విశాలాంధ్ర విలేఖరి]

తిరువేండ్రం, ఏప్రిల్ 16

ప్రజాసోషలిస్టుపార్టీలో "ప్రమాద సూచనలు" గోచరిస్తున్నాయని ఆ పార్టీనాయకుల్లో ఒకరైన శ్రీ సి. జి. కె. రెడ్డి ఆందోళన వెలిబుచ్చారు. చాలకాలంనుంచి ప్రజాసోషలిస్టుపార్టీలో ఉన్న శ్రీ సి. ఎం. కోయల్ ఆ పార్టీకి రాజీనామా యిచ్చి రాజకీయాలనుంచి విరమించారు.

శ్రీ సి. ఎం. కోయల్ తిరుచూర్ జిల్లాలో ప్రజా సోషలిస్టు నాయకుడు. రాష్ట్రీ ప్రజా సోషలిస్టుపార్టీ నాయకులు చేసిన ద్రోహానికి విపరీతంగా బాధపడ్డ వారిలో ఈయన ఒకడు.

మార్చి 21 వ తేదీని అయన వ్రాసిన రాజీనామా లేఖ "నవజీవన్" 28 వ తేదీ సంచికలో ప్రచురింపబడింది. అందులో శ్రీ కోయల్ యిలా తెలియజేశారు. "ప్రజలచే తిరస్కరింపబడిన కాంగ్రెసును ప్రజా సోషలిస్టు పార్టీ మద్దతుతోనే నేను ఉపసంహరించు కొంటున్నాను. కొన్ని కుటుంబ నిక్కు-లవల్ల నేను రాజీయాలనుంచి విరుస్తున్నట్లుఇయు మాలుగా నా దేశ ప్రజలకు తెలియ జేస్తున్నాను."

[నవజీవన్ : ఏప్రిల్ 27]

ఈ నిర్ణయం ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు నుంచి నిర్మాణాన్ని కోరుకొన్నాయి రాష్ట్రీయ కమిటీనుంచి విడుదలయిన తిరువాన్కూర్ – కొచ్చిన్ రాష్ట్ర ప్రజా సోషలిస్టు పార్టీ కార్యవర్గం మద్రాసులో చేసిన నిర్ణయాన్ని గురించి తెలుసుకున్న వెంటనే ఆనందపురం నియోజకవర్గంలో పనిచేసే పార్టీ కన్వీనరు శ్రీ కె. నారాయణ మీనన్ మార్చి 13 వ తేదీని పత్రికలకు యీ క్రింది ప్రకటన యిచ్చాడు:

"అ. భా. ప్రజా సోషలిస్టు కార్యవర్గం చేసిన నిర్ణయం తిరువాన్కూర్ – కొచ్చిన్ ప్రజల కొక సవాలు. ఇక్కడి పరిస్థితుల కది సరిపోదు... అందుచేత నేను ప్రజా సోషలిస్టుపార్టీ కన్వీనరు పోదా నుంచి, సాధారణ సభ్యత్వం నుంచి రాజీనామా యిస్తున్నాను."

మార్చి 15 వ తేదీని 'నవజీవన్' పత్రికలో కె. జక్కిల్లడ నుంచి యీ క్రింది వార్త ప్రకటింపబడింది: "అఖిల భారత ప్రజా సోషలిస్టు పార్టీ కార్యవర్గం చేసిన నిర్ణయాన్ని యిక్కడిపార్టీలో వర్కర్లు, అభిమానులు నిరసించారు. వారొక సమావేశంలో ప్రజా సోషలిస్టుపార్టీ బ్యూసంఘటనతో కలిసి మంత్రివర్గ మేర్పరచకపోతే వారు తమ శాసన సభ్యత్వానికి రాజీనామా యివ్వాలి" అని తీర్మానించారు.

"ప్ర. సో. నాయకులు ప్రజలకు ద్రోహం చేశారు. ప్రజలవిశ్వాసంకల్పాన్ని వారు విచ్ఛిన్నంచేశారు ... అందుచేత నేను పార్టీ యొక్క అధికారపదవులన్నిటినుంచి రాజీనామా చేస్తున్నాను" అంటూ పరవూర్ ప్ర. సో. కమిటీ సభ్యుడు శ్రీ సి. ఎ. లూకపప్పన్ మార్చి 17 వ తేదీని ఒక ప్రకటన చేశాడు.

మార్చి 20 వ తేదీని ఛేర్‌నిలయోజక వర్గంలో పనిచేసే శ్రీ వి. వేణుగోపాల్ యిలా తెలియజేశాడు:

"నాకు ప్ర. సో. పార్టీ కార్యక్రమంలోను, కార్యనిర్వాహంలోను నమ్మకం పూర్తిగా పోయింది. కమ్యూనిజం యెడల ద్వేషంతో అది కాంగ్రెసు శిబిరంలో ప్రవేశించింది. అందుచేత నేను ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా యిస్తున్నాను."

మార్చి 20 వ తేదీని క్రాంగనూర్ నుంచి శ్రీ కె. శి. కృష్ణన్ యిలా తెలియజేశారు. "ప్రజలచే తిరస్కరింపబడిన కాంగ్రెసును ప్రజా సోషలిస్టు పార్టీ మద్దతుతోనే తిరిగి అధికార

తెలంగాణా

ప్రజాసేవకులపై కేసు ఎత్తివేయాలి

జనగామ కమ్యూనిస్టు కమిటీ తీర్మానం

జనగామ, ఏప్రిల్ 15

జనగాము తాలూకా కమ్యూనిస్టు కమిటీ ఈనెల 8, 9, జేబీలలో జనగామలో సమావేశమయింది. కమిటీ సభ్యులు 15 మందిలో ముగ్గురు రహస్య జీవితం గడుపుతూండడంవలనా, ఇద్దరు జైలులో వుండడంవలనా సమావేశానికి హాజరు కాలేకపోయారు.

రహస్యంగా వున్నవారు :

శ్రీ నల్లావరసింహములు, కె. ముకుందా రెడ్డి, ఏ నరసింహారెడ్డి.

జైలులో వున్నవారు :

శ్రీ డి. నరహరి, చిత్రా సర్వయ్య, వీరయిరుగురిపైన ఇంకా యితరులపైన గల వారంట్లను, కేసులను, శిక్షలనుగురించి పరిశీలించి, వారికి ప్రజాసేవచేసే అవకాశాలనుకల్పించాలని కమ్యూనిస్టుకమిటీ తీర్మానంలో తెలియపరచింది. శ్రీ జయంత జనార్దన్, కల్యాణం చంద్రయ్యలనే వారిపై కూడా వారంట్లు న్నాయి. శ్రీ ఎరుకల ఎల్లయ్య, డబ్బంతేపు రాములు, బాదిగే అయిలయ్య, పాపారావు, మాచ్చ యాదగిరి గాన్లు జైళ్ళలో వున్నారు. వీరందరిపై విడుదల చేయాలని తీర్మానం కోరుతూంది.

ధర్మసాగరం, పర్కాల, బలుపాల (మానుకోట తా॥) మొదలగు గ్రామాలలో ప్రజానీకంపై కాంగ్రెస్‌గూండాలు సాగిస్తున్న దౌర్జన్యాలను నిరసిస్తూ, ఈ మధ్యనే ఘటనలలో ప్రభుత్వంవహిస్తున్న వైఖరిని ఖండించారు.

ప్రాంతీయ భాషలలో కోర్టువ్యవహారాలను నిర్వహించేటందుకై ప్రభుత్వం చేసిన నిర్ణయానికి ఆమోదం తెలుపుతూ హైదరాబాద్ రాష్ట్రాన్ని విచ్ఛిన్నపరచి తెలంగాణా జిల్లాలతో కలిపి విశాలాంధ్రను నిర్మించాలని కోరారు.

పాక్ - అమెరికా సైనిక సంధిపట్ల నిరసన తెలుపుతూ, హైడ్రోజన్ బాంబు పరిశోధనలను నిలిపివేయాలని కోరుతూ కూడా తీర్మానాలు చేశారు.

కాంగ్రెసువాదుల దొంగరిపోర్టులు

ఖమ్మం తాలూకా కమ్యూనిస్టు కమిటీ నిరసన

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 16

నిన్నటిరోజున ఖమ్మంతాలూకా మేడేపల్లి గ్రామంలో తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం జరిగింది. తాలూకాలోని నిర్బంధపరిస్థితులను సమగ్రంగా చర్చించి దిగువ తీర్మానాలు చేశారు.

భద్యతగల కాంగ్రెసు నాయకులు వ్యక్తిగత కక్షలతో దొంగ రిపోర్టులు చేయడం, అవి ఆధారంగా పోలీసులు దాడులుచేసి ప్రజా కార్యకర్తలపై దొంగకేసులు బనాయించడం పెచ్చు పెరిగిపోతూందనీ, ఈ దుశ్చర్యలను ప్రభుత్వం వెంటనే ఆరికట్టాలని సభలో ఒక తీర్మానంచేశారు.

తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కొణిజెర్ల శీతారామయ్య, పల్లపు వెంకటేశ్వరరావు, యరమనేని నర్సయ్యగార్లపై ఖమ్మంట్లను రద్దు చేసి ఆ ప్రజాసేవకులు ప్రజలలోకి రావడానికి వీలు కల్పించాలని కోరారు.

రహస్య కార్యకర్తలకై పోలీసుల వేట

అమాయక ప్రజలకు తీవ్ర బాధలు

ఖమ్మం, ఏప్రిల్ 12

ఈనెల 10 వ తేదీ రాత్రి 12 గంటల వేళ జనగామ తాలూకా చెరియాల, నర్మెట, బచ్చన్నపేట మరియు స్టేషన్ ఘనపూర్ మొదలయిన ప్రాంతాలలో పోలీసులు దుస్సహంగా కొంతమంది పోలీసులను తీసుకొని వచ్చి గ్రామంమీద దాడి చేశారు. గొడుగు నరసయ్యగారినీ, చాపల మల్లయ్యగారినీ మరి కొందరినీ పట్టుకొని వారి చెరువు కట్టపైకి తీసుకుపోయి క్రూరంగా కొట్టారు. రహస్య జీవితం గడుపుతున్న శ్రీ చంద్రయ్యగారి జాడలను చెప్పవలసిందిగా హింసించారు.

ఈ విధముయిన పోలీసు దాడులు గ్రామాలపైతీవ్రమైన భయాందోళనలను బయలుదేరుతున్నాయి.

నాగులవంచ

ఈ నెల 12 వ తేదీన భువనగిరి తాలూకా నాగులవంచలో శ్రీ బి. కేశవులుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రావిళ్ళ జానకిరామయ్యగారు తెలంగాణా గ్రామాలలో కాంగ్రెసు గూండాలు, పోలీసులు సాగిస్తున్న దౌర్జన్యకాండను ఖండించారు. కాసనసభ్యులు శ్రీ కొర్నాటి కృష్ణయ్యగారు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలపైనా ప్రజాసంఘాల కార్యకర్తలపైనా ప్రభుత్వం పడిపేస్తున్న దొంగ కేసులను వివరించారు.

పర్లి డి

ఈ నెల 12 వ తేదీన జనగామ తాలూకా మర్రిడి గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ యాభయిమూన్నూటి 500మందితో బహిరంగసభజరిగింది. శ్రీ రవిబ్బి మోహనరెడ్డిగారు తెలంగాణా ప్రజలు సాగించిన పోరాటాల చరిత్రను వివరించారు. ప్రజాసేవకులపై కల వారంట్లను రద్దు చేసుకోవాలని, కేసుల సమసంకూరించుకోవాలనీ సభలో తీర్మానించారు. పల్లకొండ దళంవారి కొల్లుగుట్టలతో రాత్రి 12 గంటలకు సభ ముగిసింది.

పీలేరి పాడు

సాయంత్రం తాలూకా పీలేరు కేంద్ర ప్రాంతంకోదాన్యాన్ని సంగ్రహించే ప్రయత్నం చేస్తూ ఉన్నట్లు శ్రీ ఆబ్బావతి లక్ష్మయ్యచారుయుగారి అధ్యక్షతన జరిగింది. సూర్యాస్తమయం అయిన తరువాత ఎవరూ ఇండ్లలో నుండి బయటకు రాకూడదని ఆదేశాలు ఇచ్చారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరయినా బయటకు వస్తే వారిని కాల్చివేయడానికి కూడా వెనుకాడబోమని పోలీసులు ప్రకటించారు. ఈ ఆదేశాలవల్ల ప్రజలు తమ పొలాలకు వెళ్ళడానికి, పశువులను మేపుకోవడానికి, ఇతర అవసరాలకు బయటకు రావడానికి వీలులేకుండా పోయింది. ఈ ఆదేశాలవల్ల ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు.

6 సంవత్సరాలు అజ్ఞాతంగానున్న శ్రీచిప్పల ఇస్రాయేల్

ఆకివీడులో అరెస్టు

కాకినాడ, ఏప్రిల్ 15

తూర్పు గోదావరిజిల్లా కాకినాడ తాలూకా పాలూరు గ్రామానికి వాస్తవ్యులు, కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ చిప్పల ఇస్రాయేల్ ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు గ్రామంలో అరెస్టు చేయబడి రాజోలుకు తీసుకురాబడ్డారు.

శ్రీ ఇస్రాయేలు 1949 సంవత్సరం నుండి రహస్యజీవితం గడుపుతూన్నారు. వారిపై విశ్వేశ్వరాయపురంహత్యానేరం మోపబడినట్లు తెలుస్తూంది.

మేడిచర్లపాలెం లంకభూములు

సొసైటీకే యివ్వబడతాయని కలెక్టరు వాగ్దానం

కాకినాడ, ఏప్రిల్ 15

తూర్పు గోదావరిజిల్లా కాసనసభ్యులు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు; శ్రీ సాకా వెంకట్రావుగార్లు నిన్ననుజిల్లా కలెక్టరును కలుసుకొని ఒక మెమోరాండమును సమర్పించారు.

